

# అప్రమత్తంగా ఉండాలి

- కలెక్టర్ ప్రావీణ్య
- ఈవీఎం గిడ్డంగుల తనిఖీ

8లో..

వరంగల్ వాయిస్
Evening Daily
సంపుటి : 04 | సంచిక : 199
పేజీలు : 08 | వెల: రూ.5/-
గురువారం
మే 08, 2025
www.epaper.warangalvoice.net | www.warangalvoice.net



# ఎరుపెక్కిన.. కర్రెగుట్ట

వివరాలు2లో..

## బంధూకుల మధ్య హోరాహోరీ పోరు

- తుపాకీ తూటాలకు నెత్తురోడుతున్న దండకారణ్యం
- 22 మంది మావోయిస్టుల మృతి
- ఉలిక్కిపడ్డ ములుగు, భూపాలపల్లి జిల్లాలు
- ములుగులో మందుపాతర పేలి ముగ్గురు గ్రేహౌండ్స్ పోలీసులు మృతి

అంతా ఊహించిందే జరిగింది. తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని కర్రెగుట్టలు రక్తమోడుతున్నాయి. బంధూకుల మధ్య పోరుతో 'ఆపరేషన్ కర్రెగుట్టలు' అట్టుడుకుతున్నాయి. భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య జరుగుతున్న బీకరపోరులో 22 మంది నక్సల్స్ నేలకొరిగారు. ఈ ఘటనలో కేంద్ర కమిటీ సభ్యుడు చంద్రన్న, స్పెషల్ జోన్ కమిటీ సభ్యుడు బండి ప్రకాశ్ ఉన్నట్లు ప్రచారం సాగుతోంది. ఇందులో 20 మందిని గుర్తించినట్లు సమాచారం. వీరి మృతదేహాలను ఛత్తీస్ గఢ్ లోని బీజాపూర్ కు తరలించారు. మరికొందరు మావోయిస్టులు తప్పించుకుని ఏటూరునాగారం దండకారణ్యం వైపు పారిపోయినట్లు సమాచారం అందుకున్న గ్రేహౌండ్స్ బలగాలు పెద్ద ఎత్తున కూబింగ్ నిర్వహించారు. ఈ క్రమంలో వారు అమర్చిన మందుపాతర పేలడంతో ముగ్గురు గ్రేహౌండ్స్ పోలీసులు మృతి చెందడంతోపాటు పలువురికి తీవ్ర గయాలయ్యాయి. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను వరంగల్ లోని ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. ఎంజీఎంలో డీజీపీ జితేందర్, గ్రేహౌండ్స్ డీజీ స్టీఫెన్ రవీంద్ర సందర్శించి నివాళులర్పించారు. తీవ్ర గాయాల పాలైన వరంగల్ మండలం పైడిపల్లి గ్రామానికి చెందిన ఆర్ఎస్ఐ రణధీర్‌ను మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ ఏఐజీ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనతో దండకారణ్యానికి ఆనుకొని గోదావరి పరివాహకంగా ఉన్న ములుగు, భూపాలపల్లి జిల్లాలు ఉలిక్కిపడ్డాయి. - వరంగల్ వాయిస్ ప్రతినిధి



2లో..

## జయహో.. భారత్

సైన్యానికి మద్దతుగా ర్యాలీ



## తొమ్మిదో రోజుకు చేరిన బ్రహ్మోత్సవాలు

నగరంలోని చరిత్ర ప్రసిద్ధి గాంచిన శ్రీ భద్రకాళ దేవస్థానంలో భద్రకాళీ, భద్రేశ్వరుల కల్యాణ బ్రహ్మోత్సవాలు గురువారం తొమ్మిదో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా అమ్మవారికి ఉదయం చతురస్త్ర సేవ, సాయంకాలం విమానక సేవ నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర కుమ్మరి కుల సంఘం ప్రతినిధులు ఉభయ దాతలుగా వ్యవహరించారు.
– వరంగల్ వాయిస్, వరంగల్



# ఎరుపెక్కిన కర్రెగుట్ట



- **బంధూకుల మధ్య హోరాహోరీ పోరు**
- **తుపాకీ తూటాలకు నెత్తురోడుతున్న దండకారణ్యం**
- **22మంది మావోయిస్టుల మృతి**
- **ఉలిక్కిపడ్డ ములుగు, భూపాలపల్లి జిల్లాలు**
- **ములుగులో మందుపాతర పేలి ముగ్గురు గ్రేహౌండ్స్ పోలీసులు మృతి**

**వరంగల్ వాయిస్ ప్రతినిధి :** మావోయిస్టులను అంతమొందించడమే లక్ష్యంగా కేంద్రం ఆపరేషన్ కగార్ ను అమలుచేస్తోంది. అందులో భాగంగానే గత 17 రోజులుగా తెలంగాణ–ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని కర్రెగుట్టలను పోలీస్ బలగాలు జల్లెడ పడుతున్నాయి. ఈ క్రమంలో బుధవారం ఉదయం బీజాపూర్ జిల్లా ఊసూర్ బ్లాక్ పరిధిలో భద్రతా బలగాలకు మావోయిస్టులకు మధ్య బీకరపోరు జరిగింది. ఈ భారీ ఎన్ కౌంటర్ లో 22 మంది మావోయిస్టులు మృతి చెందారు. కేంద్ర కమిటీ సభ్యుడు చంద్రన్న, స్పెషల్ జోన్ కమిటీ సభ్యుడు బండి ప్రకాశ్ తోపాటు పలువురు ప్రముఖులు మృతి చెందినట్లు ప్రచారం సాగుతోంది. కాగా మృతి చెందిన మావోయిస్టుల్లో 20 మందిని గుర్తించినట్లు సమాచారం. ఘటనా స్థలం నుంచి భారీగా ఆయుధాలు, పేలుడు పదార్థాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఈ ఘటనతో దండకారణ్యానికి ఆనుకొని గోదావరి పరివాహకంగా ఉన్న ములుగు, భూపాలపల్లి జిల్లాలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డాయి.

## కీలక నేతలే లక్ష్యం..

మార్చి 31, 2026 లోపు మావోయిస్టుల అంతమే లక్ష్యంగా ఆపరేషన్ కగార్ చేపట్టిన కేంద్ర బలగాలు వారికి గట్టి పట్టున్న కర్రెగుట్టల్లో వేట కొనసాగిస్తున్నాయి. మావోయిస్టు కీలక నేతలే లక్ష్యంగా కొనసాగుతున్న ఈ ఆపరేషన్ కు హెలికాప్టర్ల ద్వారా పెద్ద ఎత్తున అదనపు బలగాలను తరలిస్తున్నారు. దట్టమైన అడవుల్లో తలదాచుకున్న వారి కోసం శాటిలైట్ చిత్రాలు, అత్యాధునిక డ్రోన్లను ఉపయోగిస్తున్నారు. గతంలో మావోయిస్టులకు కంచుకోటగా ఉన్న అబూజ్ మడ్ ను కేంద్ర బలగాలు ఇప్పటికే స్వాధీనం చేసుకున్న నేపథ్యంలో తెలంగాణ–ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని దట్టమైన అడవిలో విస్తరించి ఉన్న కర్రెగుట్టలను షెల్టర్ జోన్ గా మార్చుకున్నారు. దీంతో ఇక్కడ కూడా నియంత్రణ సాధిస్తే మావోయిస్టుల నెట్ వర్క్ కు తీవ్ర విఘాతం కలుగుతుందన్న ఉద్దేశంతో భద్రతా బలగాలు ఆపరేషన్ కర్రెగ్టు చేపట్టాయి. ఈ గుట్టల్లో వారు ఉపయోగించిన బంకర్లు, డంపులను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి.

## నిన్న మహిళా మావోయిస్ట్ మృతి..

కర్రెగుట్టల్లో మావోయిస్టుల కోసం వేట కొనసాగుతోంది. బుధవారం జరిగిని ఎన్ కౌంటర్ లో ఓ మహిళా మావోయిస్టు మృతి చెందారు. ఈ సందర్భంగా 303–రైఫిల్ ను స్వాధీనం చేసుకున్నట్లు బస్తర్ రేంజ్ ఐజీ సుందర్రాజ్ తెలిపారు. గతంలో జరిగిన ఎన్ కౌంటర్ లో ముగ్గురు మహిళా మావోయిసులు ప్రాణాలను కోల్పోయారు. నిన్న జరిగిన ఘటనతో ఇప్పటి వరకు నలుగురు మహిళా మావోయిస్టులు మృతి చెందారు. ఇప్పటికే వందలాది మావోయిస్టుల రహస్య స్థావరాలు, బంకర్లను గుర్తించారు. అక్కడినుంచి వేల కిలోల పేలుడు పదార్థాలు, నిత్యావసర వస్తువులు, డిటోనేటర్లు స్వాధీనం చేసుకున్నారు. బీఎస్ఎఫ్, ఎస్టీఎఫ్, డీఆర్డీ బలగాలు కర్రెగుట్టను జల్లెడ పడుతున్నాయి.



## మందుపాతర పేలి..

గోదావరి పరివాహకంగా ఉన్న ములుగు జిల్లా వెంకటాపూర్ మైదాన ప్రాంతంలో వంద మది మావోయిస్టులు సంచరిస్తున్నారన్న సమాచారంతో సీఆర్పీఎఫ్ బలగాలు, ఛత్తీస్ గఢ్ కోబ్రా టీమ్ గాలింపు చర్యలు తీవ్రతరం చేసింది. వారు అంకపల్లి అటవీ ప్రాంతంలోకి రాగానే అప్పటికే అమర్చిన ల్యాండ్ మైన్ను పేల్చేశారు. ఈ భారీ పేలుడుతో కూంబింగ్ కు వచ్చిన ముగ్గురు గ్రేహౌండ్స్ పోలీసులకు తీవ్ర గాయాలు కాగా వారు అక్కడికక్కడే మృతి చెందారు. మృతి చెందిన వారిని శ్రీధర్, సందీప్, పవన్ కళ్యాణ్ గా గుర్తించారు. తీవ్రంగా గాయపడిన ఆర్ఎస్ఐ రణధీర్‌ను మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ ఏఐజీ ఆసుపత్రికి తరలించారు. మరి కొందరు గ్రేహౌండ్స్ పోలీసులకు గాయాలయ్యాయి.

## నివాళులర్పించిన డీజీపీ..

మావోయిస్టులు అమర్చిన మందుపాతరలో ప్రాణాలు కోల్పోయిన ముగ్గురు గ్రేహౌండ్స్ పోలీసుల మృతదేహాలను భారీ బందోబస్తు నడుమ వరంగల్ లోని ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. వారికి ఇక్కడే పోస్టుమార్టం నిర్వహించారు. హుటాహుటిన ఎంజీఎం చేరుకున్న డీజీపీ జితేందర్, గ్రేహౌండ్స్ డీజీ స్టీఫెన్ రవీంద్ర మృతులకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పోలీస్ హెడ్ క్వార్టర్స్ కు మృతదేహాలను తరలించారు.

## ఏజెన్సీలో భయంభయం..

తెలంగాణ–ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతమైన ములుగు జిల్లా వాజేడు, వెంకటాపురం (నూగూరు) మండలాల పరిధిలో విస్తరించి ఉన్న కర్రెగుట్టలు రక్తమోడుతున్నాయి. కాల్పుల మోత, తుపాకుల తూటాల శబ్దాలతో ఏజెన్సీ ప్రాంతం అట్టుడుకుతోంది. ఈ ఆపరేషన్ వ్యవహారమంతా ఛత్తీసగఢ్ రాష్ట్రానికి చెందిన పోలీస్ అధికారులతో పాటు కేంద్ర బలగాలు నిర్వహిస్తున్నాయి. కర్రెగుట్టల ప్రాంతాల్లో భద్రతా బలగాలు హెలికాప్టర్ల సహాయంతో అడవినంతా జల్లెడ పడుతున్నాయి. రాత్రి, పగలు అనే తేడా లేకుండా డ్రోన్ల సహాయంతో ఏజెన్సీ ప్రాంతాల్లో భద్రతా బలగాలు విస్తృత తనిఖీలు చేస్తున్నాయి. భద్రతా బలగాలకు ఎనిమిది హెలికాప్టర్ల ద్వారా ఆయుధాలు, భోజనాలు, నీళ్ల సరఫరా చేస్తున్నారు. మావోయిస్టుల కదలికలను గుర్తించేందుకు ఎప్పటికప్పుడు ఏరియల్ సర్వే నిర్వహిస్తూ ఆచూకీని కనుగొంటున్నారు. ఎదురు కాల్పులకు సంబంధించిన ప్రతి విషయాన్ని భద్రతా బలగాలతో పాటు రాష్ట్ర పోలీసులు గోప్యంగా ఉంచుతున్నారు.




### మావోయిస్ట్ కీలక నేత జగన్ మృతి!

ఆంధ్ర, ఒడిశా సరిహద్దుల్లో జరిగిన మరో ఎన్ కౌంటర్ లో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. మృతుల్లో మావోయిస్టు కీలక నేత జగన్ ఉన్నట్లు తెలుస్తోంది. ఇతనిపై రూ.20 లక్షల రివార్డ్ ఉంది. అల్లూరి జిల్లా వై.రామవరం, జీకేవీధి మండలాల్లో భద్రతా బలగాలకు మావోలు ఎదురుపడగా కాల్పులు జరిపారు. ఈ ఘటనలో జగన్ తో పాటు మరో ముగ్గురు హతమైనట్లు తెలుస్తోంది. వారి నుంచి రెండు ఏకే–47లు స్వాధీనం చేసుకున్నారు.





చికిత్స పొందుతున్న రణధీర్..









## జయహో భారత్..

**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడంపై హర్షం వ్యక్తం చేస్తూ పలు ప్రాంతాల్లో ర్యాలీలు నిర్వహించారు. భారత సైన్యానికి మద్దతుగా ఛాంబర్ అఫ్ కామర్స్ అధ్యక్షులు బొమ్మినేని రవీందర్ రెడ్డి నాయకత్వంలో గురువారం పెద్ద ఎత్తున సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ఆసాంతం జై జవాన్.. జై కిసాన్ నినదాలతో మారుమ్రోగింది. ఈ కార్యక్రమంలో ఛాంబర్ అఫ్ కామర్స్ లోని అన్ని సెక్షన్ ల భాద్యులు, కార్మికులు, రైతులు, గుమస్తాలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ట్యాంక్ బండ్ పై..

ఆపరేషన్ సింధూర్ కు మద్దతుగా భద్రకాళి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం ఉదయం ట్యాంక్ బండ్ పై ర్యాలీ నిర్వహించారు. భద్రకాళి ట్యాంక్ బండ్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మార్త రాజేందర్, ప్రధాన కార్యదర్శి కూచన రాజు ఆధ్వర్యంలో ట్యాంక్ బండ్ నుంచి ప్రధాన గేటు వరకు సుమారు రెండు కిలోమీటర్లు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రధాన గేటు వద్ద పది నిమిషాల పాటు భారత సైనికులకు మద్దతుగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సుమారు రెండు వందల మంది వాకర్స్ పాల్గొన్నారు.

# కుక్క దాడితో ముగ్గురికి గాయాలు

➲ మహబూబాబాద్ జిల్లాలో కలకలం



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** కేవ్లా తండాలో కుక్క దాడితో ముగ్గురు గాయపడిన ఘటన స్థానికంగా ఉద్రిక్తతకు దారి తీసింది. తండాకు చెందిన భాదావత్ బీక్యా తన ఇంట్లో పెంచుతున్న శునకాన్ని ఎప్పుడూ బయట వదిలేస్తుండేవాడు. పలుమార్లు పొరుగువారు హెచ్చరిస్తూ వచ్చినప్పటికీ అతను పట్టించుకోలేదు. గురువారం ఉదయం, ఆ కుక్క 8 సంవత్సరాల బాలిక హర్షితపై ఆక్రమంగా దాడి చేసి తీవ్రంగా కరిచింది. ఆమెను రక్షించడానికి వచ్చిన తల్లి రక్మీ, తండ్రి కిషన్‌లను కూడా కుక్క కరిచింది. స్థానికులు వెంటనే స్పందించి దాడి చేసిన కుక్కను అడ్డుకొని, గాయపడినవారిని మహబూబాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై బాధితులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ, కుక్క యజమాని భాదావత్ బీక్యాపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు. తండా వాసులు కూడా భద్రత చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ ఘటన గ్రామంలో భయం కలిగించగా, అధికారుల జోక్యం కోరుతూ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## పంటలలో రసాయనాల వినియోగం తగ్గించండి



**వరంగల్ వాయిస్, నడికూడ :** రైతులు వివిధ పంటలను సాగు చేసే సమయంలో యూరియా వాడకాన్ని తగ్గించి, అవసరం మేరకే రసాయనాల వినియోగంతో సాగు ఖర్చులు తగ్గించుకోవాలని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు తెలిపారు. సుస్థిర వ్యవసాయ పద్ధతులు, పర్యావరణ పరిరక్షణ, ఇతర సామాజిక అంశాలపై రైతుల్ని చైతన్యవంతం చేసే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు'రైతులకు అవగాహన కార్యక్రమాన్ని మండలంలోని కౌకొండ గ్రామంలో గురువారం మండల వ్యవసాయ అధికారి పోరిక జై సింగ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు డాక్టర్ ఓం ప్రకాష్ (కీటక శాస్త్రవేత్త), డాక్టర్ మాధవి (అగ్రోనమి) హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతులనుద్దేశించి వారు మాట్లాడుతూ రైతులు కొనుగోలు చేసిన విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల రసీదులను భద్రపరుచుకొని నష్ట సమయంలో తగిన పరిహారాన్ని పొందాలన్నారు. పంట మార్పిడి వలన కలిగే ప్రయోజనాలు, చెట్లను పెంచడం, సాగునీటిని ఆదా చేయడం వలన కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు జోరు ప్రశాంత్, జలగం ప్రదీప్, కిన్నెర చికిత, వ్యవసాయ కళాశాల వరంగల్ విద్యార్థులు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యలు పరిష్కరించుకోవాలి



**వరంగల్ వాయిస్, నడికూడ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి చట్టం అమలు కోసం గ్రామాలలో ఏర్పాటు చేస్తున్న గ్రామసభల ద్వారా రైతులు తమ భూ సమస్యలను పరిష్కరించుకోవాలని కాంగ్రెస్ పార్టీ నడికూడ మండల సమన్వయ కమిటీ సభ్యులు పర్నెం మల్లారెడ్డి కోరారు. ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కాకుండా ఉన్న భూ సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం నేడు రైతుల వద్దకే ఆర్డీవో, తహసీల్దార్, ఆర్ఐ, ల్యాండ్ సర్వేయర్ లతో కూడిన రెవెన్యూ వ్యవస్థ వచ్చి వారి సమస్యలను పరిష్కరించే విధంగా చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పైలట్ ప్రాజెక్టుగా నడికుడ మండలాన్ని ఎంపిక చేసినందుకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈనెల 9న రాయపర్తి, నార్లాపూర్, 10న వరికోల్, కంఠాత్మకూర్ గ్రామాలలో నిర్వహించే కార్యక్రమాలలో రైతులు కోర్టు కేసులు, కుటుంబ వివాదాలు మినహా తమ భూ సమస్యలను అన్నింటిని పరిష్కరించుకోవాలని కోరారు.

# తలసీమియా వ్యాధిపై అవగాహన ర్యాలీ



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** ప్రజల్లో తలసీమియా వ్యాధి పై అవగాహన పెంపొందించేందుకు క్షేత్రస్థాయి సిబ్బంది చురుకుగా పని చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రవి రాథోడ్ పిలుపునిచ్చారు. ప్రపంచ తలసీమియా దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం మహబూబాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నుండి నెహ్రూ సెంటర్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి డాక్టర్ రవి రాథోడ్, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్ జెండా ఊపి ప్రారంభం చేశారు. ఈ ర్యాలీలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, టీ–హబ్, పాలియేటివ్ కేర్, డీఐఈసీ సిబ్బంది పాల్గొన్నారు. డీఎంహెచ్ఓ మాట్లాడుతూ 2025 ప్రపంచ తలసీమియా దినోత్సవం థీమ్: "తలసేమియా కోసం కలిసి సమాజాలను ఏకం చేయడం, రోగులకు ప్రాధాన్యత ఇవ్వడం" అని తెలిపారు. ఈ థీమ్, తలసీమియాతో బాధపడుతున్న వారికి మద్దతుగా సమిష్టి చర్యల అవసరాన్ని సూచిస్తుందన్నారు. ప్రస్తుతం జిల్లాలో దాదాపు 167 మంది చిన్నారులు తలసీమియా వ్యాధితో బాధపడుతున్నారని తెలిపారు. ఇది జన్యు సంబంధిత వ్యాధి అయినందున, బాధితులు మరియు వారి కుటుంబ సభ్యులు తప్పనిసరిగా జన్యు పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ముఖ్యంగా మేనరిక వివాహాలు నివారించాలన్నారు. ఈ వ్యాధి లక్షణాలు పుట్టిన కొద్ది నెలల వయస్సులోనే కనిపిస్తాయని, పిల్లలలో ఎదుగుదలలో సమస్యలు, మొహం పీక్కుపోయినట్లుగా ఉండటం, శరీరంలో నీరసం కనిపించటం వంటి లక్షణాలు ఉంటాయని వివరించారు. జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ తలసీమియా వ్యాధిగలవారికి ప్రతి రెండు లేదా మూడు వారాలకు రక్త మార్పిడి అవసరమవుతుందని చెప్పారు. తలసీమియా కుటుంబ చరిత్ర ఉన్నవారు, వివాహం చేసుకోవాలనుకున్నప్పుడు లేదా గర్భం ధరించాలనుకున్నప్పుడు తలసీమియా స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవడం తప్పనిసరన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ సారంగం, డాక్టర్ సుధీర్ రెడ్డి, డాక్టర్ శ్రవణ్, డాక్టర్ రవీందర్, డాక్టర్ అనిత, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, టీ–హబ్ మేనేజర్ అనురాధ, హెచ్ఈఓ కే.ఎల్.ఎన్ స్వామి, ఆరోగ్య బోధకులు కె.వి.రాజు, హెల్త్ అసిస్టెంట్లు లింగారెడ్డి, సత్యనారాయణ, సూపర్వైజర్ నాగ బ్రహ్మాచారి, ల్యాబ్ టెక్నీషియన్లు, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, ఫిజియోథెరపిస్టులు మరియు డీఐఈసీ మేనేజర్ విజ్ఞేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూర్ విజయవంతంపై ర్యాలీ



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** జమ్ము కాశ్మీర్ పహల్గాం ఘటనకు ప్రతీకారంగా నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ విజయవంతంపై మహబూబాబాద్ పట్టణంలో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని సింధూరం, జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించారు. ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఊరుమారు ర్యాలీలు తీశారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు మాట్లాడుతూ "భారత ప్రభుత్వం ఆపరేషన్ సింధూర్ ద్వారా ఉగ్రవాద స్థావరాలపై భారత సైన్యం చేసిన దాడులు అభినందనీయమైనవి. పహల్గాం ఘటనకు తగిన ప్రతీకారం ఇది. ఉగ్రవాదులకు పూర్తిగా అడ్డుకట్ట వేయటానికి ఈ ఆపరేషన్ కొనసాగాలని తెలిపారు. భారత సైన్యం ప్రదర్శించిన ధైర్య సాహసాలను ఆయన ప్రశంసించారు. ఈ ర్యాలీలో పలువురు మహిళలు, యువకులు పాల్గొని దేశభక్తి చాటారు.

## మంత్రి పొన్నంకు బర్త్ డే విషెస్ తెలిపిన ప్రణవ్



**వరంగల్ వాయిస్, హుజురాబాద్ :** రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ 58వ జన్మదిన వేడుకలు హుజురాబాద్ నియోజకవర్గం వ్యాప్తంగా అన్ని మండలాల్లో హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నంను హైదరాబాద్ లో ప్రణవ్ కలిసి బర్త్ డే విషెస్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన విషయంలో ముందుండి కొట్లాడిన వ్యక్తి, నిజమైన ఉద్యమకారుడు పొన్నం ప్రభాకర్ అని కొనియాడారు. వారు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనస్పూర్తిగా ఆకాంక్షించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ బిల్లులో తనదైన ముద్ర వేస్తూ బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించడంలో విశేష కృషి చేశారని, భవిష్యత్ లో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరుకున్నారు.

## ప్రమాదకరంగా విద్యుత్ స్తంభాలు

### తొలగించాలని ఏడీఈకి వినతి



**వరంగల్ వాయిస్, రంగశాయిపేట :** డివిజన్‌లో గాలి దుమారం, వర్షాల కారణంగా పాతకాలంలో ఏర్పాటు చేసిన ఇనుప కరెంట్ స్తంభాలు ప్రమాదకరంగా మారుతున్నాయని, వీటిని వెంటనే తొలగించాలని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి డిమాండ్ చేశారు. గురువారం రంగశాయిపేటలోని ఎలక్ట్రికల్ సబ్‌స్టేషన్‌ను సందర్శించిన కార్పొరేటర్ రవి, ఏడీఈ పి.చంద్రమౌళికి వినతిపత్రం అందించారు. అందులో పాత ఇనుప స్తంభాలు తుప్పు పట్టి, కింద భాగంలో నుంచి వంగిపోవడంతో ప్రజలు షాక్‌కు గురయ్యే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. కొన్ని స్తంభాలు పూర్తిగా నలిగిపోయి పడిపోడానికి సిద్ధంగా ఉన్నాయని, మరికొన్ని సిమెంట్ స్తంభాలు సడిలై ఎప్పుడు పడిపోతాయో తెలియని పరిస్థితి నెలకొంది అన్నారు. అలాగే, విద్యుత్ వైర్లు కొన్నిచోట్ల లూజ్‌గా వేలాడుతూ ఉండటం వల్ల తరచూ కరెంట్ సరఫరాలో అంతరాయం కలుగుతోందని తెలిపారు. దీనిపై స్పందించిన ఏడీఈ చంద్రమౌళి, త్వరలోనే డివిజన్‌లో పర్యటించి అవసరం లేని స్తంభాలను తొలగించి, విద్యుత్ వైర్లను బిగువుగా అమర్చనున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా రంగషాయిపేట ఎలక్ట్రికల్ ఏఈ రవి కూడా పాల్గొన్నారు.

WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net

వరంగల్ వాయిస్ Evening Daily

GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet

గురువారం, మే 08, 2025

# గోరికొత్తపల్లి బీజేపీ మండల అధ్యక్షుడిగా విష్ణు యాదవ్



**వరంగల్ వాయిస్, రేగొండ :** నూతన గోరికొత్తపల్లి మండల బీజేపీ అధ్యక్షుడిగా సూధనబోయిన విష్ణు యాదవ్ నియమితులయ్యారు. నూతన గోరి కొత్తపల్లి మండలంలో పార్టీ బలోపేతంపై దృష్టి సారించిన జిల్లా అధ్యక్షులు ఏడు నూతల నిషిధర్ రెడ్డి పార్టీ ప్రజా ప్రతినిధులను మండల నాయకులను సంప్రదించి అభిప్రాయాలను తెలుసుకున్న మేరకు విష్ణు యాదవ్ ను నూతన మండల అధ్యక్షుడిగా నియమిస్తూ ఉత్తర్వులను జారీ చేశారన్నారు. నూతనంగా ఎన్నికైన విష్ణు యాదవ్ కుటుంబ నేపథ్యం మొదటి నుంచి బీజేపీ కావడం వారి తండ్రి స్వర్గీయ సూదనబోయిన రాజయ్య పార్టీకి చేసిన కృషిని పరిగణలోకి తీసుకున్న జిల్లా అధ్యక్షుడు నిశిధర్ రెడ్డి విష్ణు యాదవ్ ను పార్టీ అధ్యక్షుడిగా నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. అంతేకాకుండా విష్ణు యాదవ్ తల్లి మండల కేంద్రం సర్పంచ్ గా కూడా ఐదేళ్లపాటు కొనసాగిన నేపథ్యం ఉండడం, యువకుడైన విష్ణు యాదవ్ ప్రజలతో పాటు అన్ని వర్గాలకు అందుబాటులో ఉంటూ మంచి పేరు కలిగి ఉండడం వల్ల తనను జిల్లా అధ్యక్షుడు నిశిధర్ రెడ్డి నియమించారని, అలాగే జిల్లా కౌన్సిలింగ్ సభ్యులుగా మాచపాక సతీష్ ను నియమిస్తూ ఉత్తర్వులు అందజేశారు. తనను నూతన అధ్యక్షుడిగా నియమించిన జిల్లా అధ్యక్షుడికి, బీజేపీ రాష్ట్ర కమిటీ, మండల పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఎప్పటికీ అందుబాటులో ఉంటు పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ రానున్న ఎన్నికల్లో కాషాయ జెండా గ్రామాలలో ఎగిరేలా కృషి చేస్తానని విష్ణు యాదవ్ తెలిపారు.

# ఘనంగా ఐరా హాస్పిటల్ ప్రారంభోత్సవం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** నగరంలోని బాలసముద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఐరా పిల్లల హాస్పిటల్ ను గురువారం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అందరికి అందుబాటులో పిల్లల హాస్పిటల్ ఉండటం గర్వకారణమని, ఈ హాస్పిటల్ లో అన్నిరకాల సదుపాయాలు ఉన్నాయన్నారు. బాలసముద్రంలోని ఏకాశీల పార్క్ పక్కన గల ఈ హాస్పిటల్ లో అనుభవం గల డాక్టర్స్ ఉన్నారని, దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా వైద్యధికారి డా.అప్పయ్య, హాస్పిటల్ డైరెక్టర్స్ డాక్టర్ ఏ.నవీన్, డాక్టర్ నవీన్ రెడ్డి, డాక్టర్ సందీప్, డాక్టర్ డి.సాయిచందర్, డాక్టర్ ఎం.రాజా, డాక్టర్ భరత్ రెడ్డి, డాక్టర్ అరుణ్, డాక్టర్ శ్రావణ్, డాక్టర్ అరవింద్, డాక్టర్ రమేశ్, హాస్పటల్ మేనేజర్, సిబ్బంది పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమంలో అన్నదానం



**వరంగల్ వాయిస్, జనగామ :** పట్టణంలోని రాజరాజేశ్వరి వృద్ధాశ్రమంలో బల్ల శకుంతల స్మృతిలో ఆమె భర్త బల్ల నరసింహులు, కుమారుడు మోహన్, కోడలు పావని మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు శకుంతలను ప్రేమతో స్మరించుకున్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్, ముఖ్య సలహాదారుడు వంగ బీమ్ రాజ్ మాట్లాడుతూ, శకుంతల జ్ఞాపకార్థం ఇలాంటి సేవా కార్యక్రమం నిర్వహించిన కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు. సేవా ధర్మాన్ని అంగీకరిస్తూ, నిరంతరం సేవా కార్యక్రమాలను ముందుండి నడిపిస్తున్న అమ్మ ఫౌండేషన్ ప్రతినిధులు బింగి నరసింహులు, వెంగళ వరుణ్ గారి సేవలను వారు ప్రశంసించారు. ఈ సందర్భం ఆధ్యాత్మికతతో పాటు మానవ సేవకు ప్రేరణగా నిలిచింది.

# కర్రెగుట్టల నుంచి బలగాలను వెనక్కి రప్పించాలి

- మావోయిస్టులతో శాంతి చర్చలు జరపండి
- ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ ముంజాల భిక్షపతి గౌడ్




**వరంగల్ వాయిస్, దామెర :** మావోయిస్టులపై అమలు చేస్తున్న ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేసి వారితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శాంతి చర్చలు జరుపాలని ప్రజా సంఘాల జేఏసీ ములుగు జిల్లా చైర్మన్ ముంజాల భిక్షపతి గౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం దామెర మండలంలోని ఊరుగొండ గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ పేరుతో వేల కోట్ల విలువ చేసే సహజ వనరులను, ఖనిజ సంపదను కార్పొరేట్లకు ధారాదత్తం చేయడం కోసం అమాయక గిరిజనులను చంపుతున్నారని, దేశ ప్రజలను చంపడమే ఆపరేషన్ లక్ష్యమా అని వనరులను కార్పొరేట్లకు దోచిపెట్టడమే రాజ్యాంగ సూత్రమా అని ఆయన ప్రశ్నించారు. మావోయిస్టులు చర్చలకు సిద్ధమని ప్రకటిస్తున్నప్పటికీ వారిని ఎన్కౌంటర్ చేయడం తగదని ప్రజలు కూడా శాంతిని కోరుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా కర్రెగుట్టల నుంచి కేంద్ర ప్రభుత్వ బలగాలను వెనక్కి రప్పించి మావోయిస్టులతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శాంతి చర్చలు జరపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర కార్యదర్శి తెలంగాణ తెలంగాణ కొమురయ్య, ప్రజాసంఘాల జేఏసీ హనుమకొండ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్, బీసీ రాజ్యాధికార సమితి నాయకుడు మిర్యాల కుమార్, వివిధ ప్రజాసంఘాల నాయకులు పల్లెర్ల సతీష్,నల్లా నరసయ్య, పోలేపాక చేరాలు, అక్కెల్లి అనిల్, పోలేపాక కుమార్, కందికొండ దామోదర్, నల్లా బాబు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ఆంజనేయ స్వామి పునః ప్రతిష్టాపన వేడుకలు



**వరంగల్ వాయిస్, నడికూడ :** మండల కేంద్రంలోని శ్రీ సీతా రామాంజనేయ స్వామి ఆలయం పునర్నిర్మాణం దాతల సహాయ సహకారాలతో ఆలయ పురోహితులు గోపి శర్మ ఆధ్వర్యంలో ఆచార్యులు కిరణ్ కుమార్ నేతృత్వంలో శ్రీ విశ్వావసు నామ సంవత్సర వైశాఖ మాస బహుళ ఏకాదశి మంగళవారం గణపతి పూజ, పుణ్యా వచనం, అగ్ని ప్రతిష్ట కార్యక్రమాలు చేపట్టారు. ఆంజనేయస్వామి మూల విరాట్ విగ్రహానికి జలాదివాసం కనుల పండుగగా నిర్వహించారు. బుధవారం ధాన్యాధి వాసం, ఫలధీవాసం, నిత్య హోమం కార్యక్రమం. గురువారం ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట వేద పండితుల మంత్రోచ్చారాల నడుమ శుభ ఘడియలో వైభవంగా ప్రతిష్టించారు. అనంతరం భక్తులకు ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. విగ్రహ ప్రతిష్ట సందర్భంగా నడికూడలో మూడు రోజు లు పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా శ్రీరామ నామం జపిస్తూ జై హనుమాన్ అంటూ పాటలు, భజనలు, కీర్తనలు పాడారు. ప్రతి ఇల్లు బంధువులతో కలకలలాడింది. ఈ మూడు రోజులు మహా అన్నదాన కార్యక్రమం ఆలయ నిర్వాహకులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు యాంసాని వెంకటేష్, సంగని శ్రీనివాస్, గోళ్ల సత్యం, కొక్కిరాల దేవేందర్ రావు, సంగని సుజాత, కుడ్ల రాజు, ఇరువాల మొగిలి, గ్రామస్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

# 20న ఇందిర పార్క్ వద్ద మహాధర్నా

**విజయవంతం చేయాలని రామ రాజేష్ ఖన్నా పిలుపు**



**వరంగల్ వాయిస్, మేడ్చల్:** మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లా ఆఫీసు సూపరింటెండెంట్ మహమ్మద్ సలీముద్దీన్‌కు వినతిపత్రం అందజేసిన జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా (ఏఐటీయూసీ అనుబంధం) మే 20న ఉదయం 10 గంటలకు హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద మహాధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మహాధర్నా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని, ఎన్ హెచ్ఎం కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల హక్కుల సాధన లక్ష్యంగా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా రామ రాజేష్ ఖన్నా మాట్లాడుతూ, ఎన్ హెచ్ఎంలో 78 విభిన్న క్యాడర్లలో పనిచేస్తున్న సుమారు 17,541 మంది ఉద్యోగులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, వీటి శాశ్వత పరిష్కారానికి ఈ ధర్నా దోహదపడుతుందని చెప్పారు. ఒకే రోజు జరిగే ఈ మహాధర్నాలో ఎన్ హెచ్ఎం ఆల్ క్యాడర్స్ ఉద్యోగులంతా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లాకు చెందిన జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగులు, డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ మంజుల రెడ్డి, డిస్ట్రిక్ట్ లీడర్స్ విజయ్, పి.నరసింహులు, ఎం.సునీల్ రాజ్, ఎం.మమతా, డి.శివప్రసాద్, బి. దివ్య, సదాలక్ష్మి పాల్గొన్నారు.

# ఉత్సాహంగా ముగిసిన బాల గోకులం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** మాధవస్మారక సమితి, వరంగల్ శాఖ ఆధ్వర్యంలో హనుమకొండ కాకాజీ కాలనీలోని శ్రీ వివేకానంద యోగా కేంద్రంలో గత 8 రోజులుగా నిర్వహిస్తున్న వేసవి ఉచిత శిక్షణ శిబిరం బాలగోకులం గురువారం పిల్లల కేరింతల మధ్య ఉత్సాహంగా ముగిసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ముగింపు సమావేశానికి మాధవ స్మారక సమితి, వరంగల్ శాఖ అధ్యక్షుడు డాక్టర్ కోదాటి సుధాకర్ రావు అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ఎస్.సతీష్, ఆత్మీయ అతిథులుగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ వరంగల్ విభాగ్ సంఘచాలక్ ప్రొఫెసర్ చిలుకమారి సంజీవ, ఎంజీఎం రిటైర్డ్ ఆర్ఎంవో, ఆర్ఎస్ఎస్ వరంగల్ మహానగర్ సంఘచాలకులు డాక్టర్ బందెల మోహన్ రావు, ప్రధాన వక్తగా కాకతీయ విశ్వవిద్యాలయం ఆచార్యులు ప్రొఫెసర్ మామిడాల ఇస్తారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాన వక్త, ఆర్ఎస్ఎస్ వరంగల్ విభాగ్ బౌద్ధిక్ ప్రముఖ్ డాక్టర్ మామిడాల ఇస్తారి మాట్లాడుతూ మాధవస్మాధక సమితి ఆధ్వర్యంలో వేసవి శిక్షణ శిబిరాలు ఉచితంగా ఏర్పాటు చేయడం ప్రశంసనీయమన్నారు. ఈ శిబిరం ద్వారా బాల, బాలికలు భారతీయ సాంప్రదాయాలు, నైతిక విలువలు, సంస్కృతం, దేశభక్తి, దైవభక్తి, భారతీయ సాంప్రదాయ ఆటలు, యోగ, ఆసనాలు, సూర్య నమస్కారాలు, చిత్రలేఖనం, తెలుగు పద్యాలు, హిందీ దోహాలు నేర్చుకొనడం హర్షనీయమన్నారు శిబిరానికి పిల్లలను పంపిన తల్లిదండ్రులను ఆయన అభినందించారు. అనంతరం బాలగోపులంలో శిక్షణ పొందిన బాల బాలికలు కూచిపూడి నాట్యం, దేశ నాయకుల వేషధారణ ప్రదర్శించారు. దేశభక్తి, దైవభక్తి గీతాలు ఆలపించారు. యోగ, ఆసనాలు ప్రదర్శించి ఆహుతులను, తల్లిదండ్రులను ఆకర్షించారు. చివరగా శిబిరంలో పాల్గొన్న వారికి ప్రశంసా పత్రాలు, జాతీయవాద సాహిత్యాన్ని ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాధవ్ స్మారక సమితి ప్రధాన కార్యదర్శి దాస్యం రామానుజ స్వామి, సభ్యులు ఊటుకూరి మనోహర్, శిక్షకులు సత్తు రామనాథం, కుమారస్వామి, దీపక్, మేరుగు అనురాధ, ప్యాటా శ్రీనివాస్, ఆర్.లక్ష్మణ్ సుధాకర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి మనిషికి ప్రత్యక్ష దైవం.. కన్నతల్లి

◆ మదర్స్ డే వేడుకల్లో గట్టు మహేష్ బాబు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** సృష్టి లోని సర్వ ప్రాణులకు, ప్రతి మనిషికి ప్రత్యక్ష దైవం కన్న తల్లె అని ప్రతి వ్యక్తి మాతృమూర్తులను గౌరవిస్తూ ఆదరించాలని ఆర్యవైశ్య జాతీయ ఫెడరేషన్ నాయకులు గట్టు మహేష్ బాబు అన్నారు. నగరంలోని ఆర్యవైశ్య వేడుకల మందిరంలో గురువారం వీఎన్ఆర్ బ్యానర్ పై నేత్రపర్వంగా మథర్స్ డే ముందస్తు వేడుకలను ఆయన జ్యోతి వెలిగించి ప్రారంభించారు. రేపాల వినీల, బెజుగం నాగరాణి, మర్రి రేణుకల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో మహేష్ బాబు మాట్లాడుతూ ఢిల్లీకి రాజైన తల్లికి మాత్రం కొడుకేనని గుర్తు చేశారు. మాతృమూర్తులను గౌరవించని వ్యక్తి సమాజంలో మనుగడ కొనసాగించ లేడన్నారు. సుమారు 200 పైగా మాతృమూర్తులను ఈ సందర్భంగా నిర్వాహకులు సంప్రదాయంగా సత్కరించడం విశేషం. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళల కోసం తంబోలా, లక్కీ మదర్ ఫన్ గేమ్స్, లాంటివి నిర్వహించి విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ గట్టు మహేష్ బాబు జ్ఞాపికలను అందజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో చందా భారతి, సింధూజ, వరలక్ష్మి తదితర వైశ్య మహిళలు అతిథులుగా పాల్గొన్నారు.

# అవసరం మేరకే ఎరువులు వినియోగించాలి



**వరంగల్ వాయిస్, ఆత్మకూరు :** మండలంలోని పెద్దాపూర్ గ్రామ రైతు వేదికలో గురువారం జరిగిన "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమంలో శాస్త్రవేత్తలు రైతులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సిహెచ్. రాములు, డాక్టర్ పి.ప్రశాంత్ మాట్లాడుతూ, యూరియాను అవసరానికి మించి వాడకూడదని, సిఫారసు మేరకే వినియోగించాలన్నారు. దీని వల్ల సాగు ఖర్చులు తగ్గడంతో పాటు నేల, నీటి కాలుష్యం కూడా నివారించవచ్చని వివరించారు. రసాయన ఎరువులు, పురుగుమందులు వంటి వాటిని అవసరం మేరకే వాడాలని, ఎక్కువగా వాడితే అది మానవ ఆరోగ్యానికి హానికరమని హెచ్చరించారు. రైతులు విత్తనాలు, ఎరువులు, మందులు కొనుగోలు చేసే ప్రతి సమయంలో రసీదు తీసుకోవాలని సూచించారు. ఇది భవిష్యత్తులో పంట నష్టాలపుడు నష్టపరిహారం పొందే అవకాశాన్ని కల్పించదన్నారు. అలాగే, సాగునీరు అమూల్యమైన వనరని పేర్కొంటూ దాని వృధా నివారించాలని సూచించారు. పంట మార్పిడి పద్ధతిని అనుసరించడం ద్వారా నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చు, ఆర్థికంగా కూడా రైతులు లాభపడతారని వివరించారు. చెట్లను పెంచడం వాయు కాలుష్యాన్ని తగ్గించేందుకు తోడ్పడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పి.యాదగిరి, వ్యవసాయ విస్తరణ అధికారి జి.ప్రవళిక, వ్యవసాయ విద్యార్థులు ప్రియా, దీపికలతో పాటు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# రైతు సహకార సంఘాల బలోపేతానికి కృషి

➲ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



**వరంగల్ వాయిస్, ఆత్మకూరు :** పీఏసీఎస్ పెంచికలపేట ఆధ్వర్యంలో నీరుకుల్ల గ్రామంలో రూ.90లక్షల నిధులతో నిర్మించనున్న గోదాములకు పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి గురువారం భూమి పూజ, శంకుస్థాపన చేశారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దఎత్తున సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, సహకార సంఘాల ద్వారా రైతులకు మరిన్ని సేవలు అందించేందుకు కృషి చేస్తానని అన్నారు.సన్న రకం ధాన్యానికి రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ఇస్తుండడంతో యాసంగి సీజన్‌లో కూడా సన్నరకం వరి సాగు పెరిగింది అని అన్నారు.రైతులకు వ్యవసాయమే ప్రధాన జీవనాధారమని, ఇలాంటి కీలకమైన రంగానికి సేవలందించడంలో పీఏసీఎస్‌లదే ముఖ్య పాత్ర అని అన్నారు. రైతులు ఆర్థికంగా చితికిపోకుండా సహకార సంఘాలు ఎంతో తోడ్పాటును అందిస్తున్నాయని అన్నారు. గత ప్రభుత్వాల హయాంలో సహకార సంఘాలు నిర్వీర్యమై ఉన్నాయని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సహకార సంఘాలను చైతన్యపరిచి అనేక రకాలుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. రైతులు పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న గోదాంలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# జమిలి ఎన్నికలపై అవగాహన సదస్సు



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ నగరంలోని, రంగశాయిపేటలోగల 42 వ డివిజన్ లో వన్ నేషన్– వన్ ఎలెక్షన్ ( జమిలి ఎనికలు) పై ప్రభావశీలా వ్యక్తుల తో నాయకులు వన్ నేషన్ వన్ ఎలక్షన్ జిల్లా కో కన్వీనర శేర్ల అనిల్ కుమార్ అధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం. హరిశంకర్ మాట్లాడుతూ "ఒక దేశం, ఒకే ఎన్నికలు" అనేది భారతదేశ ఎన్నికల వ్యవస్థలో ప్రతిపాదిత సంస్కరణ. లోక్‌సభ (జాతీయ పార్లమెంటు), అన్ని రాష్ట్రాల శాసనసభలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించాలనేది ఆలోచన. అంటే దేశవ్యాప్తంగా అన్ని ఎన్నికలు ఏడాది పొడవునా జరగకుండా ఒకే సమయంలో జరుగుతాయి. దేశ స్వాతంత్ర్యం అనంతరం 3 పర్యాయాలు జమిలీ ఎన్నికలు జరిగినప్పటికీ.. ఇందిరా గాంధీ స్వార్థ రాజకీయాల వల్ల, ఆ పద్ధతికి స్వస్తి చెప్పాల్సి వచ్చింది. దీని వల్ల ప్రజాధనం ఎంతో వృధా అవుతుంది. దేశంలోనైనా – రాష్ట్రాలలోనైనా ఎన్నికలు అభివృద్ధికి ఆటంకంలా మారకూడదనే ఉద్దేశంతో దేశంలో మళ్లీ జమిలీ ఎన్నికల పద్ధతికి త్వరలో బిల్లును కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. ఈ బిల్లుకు అన్ని పార్టీలు రాజకీయాలకు అతీతంగా మద్దతు తెలపాలని కోరుకుంటున్నానని అన్నారు. దేశంలో ఒకేసారి ఎన్నికలు అనగా స్థానిక సంస్థల నుంచి మొదలుకొని పార్లమెంట్ ఎన్నికల వరకు ఒకేసారి జరిగినట్లయితే ప్రజలకు చాలా ఆర్థిక బలం పెరుగుతుందని, కాలం వృధా కాకుండా అభివృద్ధి వైపు దృష్టి పెట్టే అవకాశాలు ఉంటాయని, ఎప్పటికీ ఎన్నికలు జరిగినట్లయితే ఎలక్షన్ కోడ్ లతో అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నె రవీందర్, రిటైర్డ్ ఉద్యోగులు సంఘం రంగశాయిపేట బి యూనిట్ అధ్యక్షులు పాకాల చంద్రశేఖర్ రావు, రిటైర్డ్ ఉద్యోగులు సంఘం జిల్లా వైస్ ప్రెసిడెంట్ గోధుమల కొమురయ్య, విద్యావేత్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గ 30వ డివిజన్ పరిధిలోని కాకతీయ జువలాజికల్ పార్క్ లోపల రూ. కోటి రూపాయలతో అంతర్గత రోడ్డు నిర్మాణం, బాక్స్ డ్రైన్ నిర్మాణ పనులకు గురువారం నగర మేయర్ గుండు సుధారాణితో కలిసి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ జూపార్క్ సందర్శన కోసం వచ్చే ప్రజలకు ఇబ్బందులు కలగకూడదని ప్రత్యేక దృష్టితో నిధులను కేటాయించమన్నారు. వర్షాకాలం నాటికి పనులను పూర్తి చేసి అందుబాటులో ఉంచాలని, సంబంధిత అధికారులకు తెలియజేశారు. రానున్న రోజుల్లో జూపార్క్ అభివృద్ధి, మౌళిక వసతుల కల్పనకు ప్రత్యేకంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రావుల కోమల కిషన్, మామిండ్ల రాజు, బ్లాక్ జిల్లా అధ్యక్షులు బంక సంపత్ యాదవ్, స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన బీజేపీ నేతలు



**వరంగల్ వాయిస్, దామెర :** బీజేవైఎం దామెర మండల సోషల్ మీడియా కన్వీనర్ ముత్యాల రాజశేఖర్ గౌడ్–సాన్విక వివాహ మహోత్సవానికి బీజేపీ రాష్ట్ర నాయకులు, డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిరంగి సంతోష్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ దామెర మండల అధ్యక్షుడు వేల్పుల రాజ్ కుమార్, బీజేపీ జిల్లా నాయకులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్, గురిజాల శ్రీరామ్ రెడ్డి, ఆర్పీ జయంతు లాల్, వీసం రమణారెడ్డి, తాటికొండ రవి కిరణ్ గౌడ్, ముల్క ప్రసాద్, పవుడాల మధుకర్, ల్యాదేల్ల ప్రభాకర్, దామెరుపుల చంద్రమౌళి, పోరెడ్డి ప్రదీప్ రెడ్డి, గోగుల సమ్మిరెడ్డి, గండు ముఖేష్ గౌడ్, సాంబారి చరణ్, గడ్డం కార్తీక్, విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాద దాడులను ఉపేక్షించమని స్పష్టం చేసిన భారత్

## ఎన్ హెచ్ఆర్సీ జిల్లా చైర్మన్ దుబాసి నవీన్



**వరంగల్ వాయిస్, దామెర :** భారత ప్రభుత్వం ఉగ్రవాద దాడులను ఇకపై ఉపేక్షించదని స్పష్టంగా తెలిపింది. ఈ క్రమంలో, పాకిస్తాన్‌లోని ఉగ్రవాద శిక్షణ స్థావరాలపై భారత సైన్యం చేపట్టిన "ఆపరేషన్ సింధూర్" విజయవంతంగా కొనసాగుతోంది. ఉగ్రవాదాన్ని తుడిచిపెట్టాలని కేంద్రం ఇచ్చిన ఆదేశాల మేరకు భారత సైన్యం చేసిన ఈ ఆపరేషన్‌పై దేశవ్యాప్తంగా హర్షధ్వానాలు వెల్లువెత్తుతున్నాయి. భారత సైన్యం ప్రదర్శించిన సాహసం, ధైర్యం యావత్ దేశాన్ని గర్వపడేలా చేసింది. ఉగ్రవాదం, మత మూఢనమ్మకాలు ప్రపంచ మానవ సమాజానికి హానికరమైనవే తప్ప ఉపయోగకరమైనవి కావని హనుమకొండ జిల్లా చైర్మన్ ఎన్ హెచ్ ఆర్ సీ దుబాసి నవీన్ తెలిపారు. భారత సైనికులు మన దేశ భూభాగం నుంచే శత్రు స్థావరాలపై సమర్థవంతంగా దాడి చేసి అవి ధ్వంసం చేయడం వారి సమర్థతకు ప్రతీకగా నిలిచింది. ఉగ్రవాదాన్ని నిర్మూలించేందుకు భారత సైన్యం తీసుకునే ప్రతి చర్యకు దేశ ప్రజల మద్దతు ఉంటుందని పేర్కొన్నారు. అర్ధరాత్రి సమయంలో సరిహద్దును దాటి పాక్ ఉగ్రవాదులకు గుణపాఠం చెప్పిన భారత జవాన్లకు దేశమంతా హృదయపూర్వక అభినందనలు తెలుపుతోంది. భారత సైన్యం పట్ల మేము ఎల్లప్పుడూ మద్దతుగా నిలుస్తామని నవీన్ హామీ ఇచ్చారు.

# అందాల పోటీలు వాయిదా వేయాలి

## సీఎం రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ నేత విన్నపం



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** దేశంలో ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా తెలంగాణ రాష్ట్రంలో "ప్రపంచ సుందరి" పోటీలు నిర్వహించడం సమంజసం కాదని వరంగల్‌కు చెందిన 30 సంవత్సరాల రాజకీయ అనుభవం కలిగిన సీనియర్ కాంగ్రెస్ నేత ఎల్. శ్రీనివాస్ అభిప్రాయపడ్డారు. ప్రపంచవ్యాప్తంగా ఎంతో మంది భారత్ వైపు చూస్తున్న ఈ సమయంలో, మన దేశంలోని ప్రజలు, సైనికులు, పలు రాష్ట్రాల్లో ఎదురవుతున్న సమస్యల మధ్య, ఇటువంటి అంతర్జాతీయ గ్లామర్ ఈవెంట్ నిర్వహించడం అసందర్భమని తెలిపారు. ఇది మన దేశ సంస్కృతి, సాంప్రదాయాలకు భిన్నంగా ఉంటుందని అనిపిస్తోంది. సమాజంలోని అన్ని వర్గాల భావోద్వేగాలను గౌరవించాలంటే, ఇటువంటి ఈవెంట్లను తాత్కాలికంగా వాయిదా వేయడం మంచిదని ఎల్ శ్రీనివాస్ అభిప్రాయపడ్డారు. ప్రజల అభిప్రాయాలను గుర్తించి, దేశ పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి ముందు ఉందన్నారు. అందాల పోటీలను వాయిదా వేయాలని శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

# సీనియర్ జర్నలిస్ట్ వెంపటి శంకరయ్య మృతి

## సంతాపం తెలిపిన తాటిపాముల వెంకట్రాములు



**వరంగల్ వాయిస్, కాజీపేట :** సీనియర్ పాత్రికేయుడు మరియు ప్రజాపక్షం రిపోర్టర్ వెంపటి శంకరయ్య గురువారం ఉదయం గుండెపోటుతో అకస్మాత్తుగా మృతిచెందిన సంఘటన తీవ్రంగా కలచివేసిందని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు తెలిపారు. శంకరయ్య వివిధ పత్రికలలో సుదీర్ఘకాలంగా రిపోర్టర్‌గా పనిచేస్తూ, ప్రజల సమస్యలను వెలికితీయడంలో, ప్రజలకూ ప్రభుత్వానికీ వారధిగా సేవలందించడంలో విశేష పాత్ర పోషించారని ఆయన అన్నారు. మృదు స్వభావం, కలుపుగోలుతనం వల్ల శంకరయ్య అందరిలో ప్రత్యేక గుర్తింపు పొందారని, ప్రజా ఉద్యమాలలో ఆయన పాత్ర చిరస్మరణీయమని వెంకట్రాములు పేర్కొన్నారు. వెంపటి శంకరయ్య మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటని అభివర్ణించిన ఆయన, శోకసంతప్త కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# ఉగ్రవాదులపై సరైన ప్రతీకారం ఆపరేషన్ సింధూర్

## బీఆర్ఎస్ నేత పున్నం చందర్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఉగ్రవాదులు దేశ ఆడబిడ్డల సింధూరాన్ని చెరిపివేయడాన్ని ఖండిస్తూ, ఆపరేషన్ సింధూర్ రూపంలో సరైన ప్రతీకారం తీసుకున్న భారత సైన్యానికి బీఆర్ఎస్ 5వ డివిజన్ అధ్యక్షుడు పున్నం చందర్ అభినందనలు తెలిపారు. పాకిస్తాన్‌లోని తీవ్రవాద శిబిరాలపై విజయవంతంగా దాడులు నిర్వహించిన భారత సైన్యం పట్ల ఆయన కృతజ్ఞతలు చెప్పారు. దేశాన్ని ఉగ్రమూకల నుంచి విముక్తి చేయడంలో భారత సైన్యం తీసుకుంటున్న చర్యలకు మరింత బలం చేకూరాలని ఆకాంక్షిస్తూ, ప్రతి భారత పౌరుడు సైన్యానికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు.

# డ్రంకెన్ డ్రైవ్‌లో ముగ్గురికి జైలు

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ:** వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు, ట్రాఫిక్ ఏసీపీ టి. సత్యనారాయణ పర్యవేక్షణలో డ్రంకెన్ డ్రైవింగ్ చేసిన 21 మందిని మేజిస్ట్రేట్ అబ్బోజు వేంకటేశం ముందు హాజరుపరిచారు. విచారణ అనంతరం వేల్పుల బాబు రావు, దైనంపల్లి రాజు, కంజర్ల సందీప్‌లకు రెండు రోజుల జైలు శిక్ష విధించడంతో, వారిని హుజురాబాద్ సబ్ జైలుకు తరలించారు.మిగతా 18 మందిపై మొత్తం రూ.22,200 జరిమానా విధించినట్లు ట్రాఫిక్ సీఐ కె. రామకృష్ణ తెలిపారు. అలాగే, డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వాహనాలు నడిపిన ముగ్గురు వ్యక్తులపై రూ.2000 జరిమానా విధించినట్టు ఆయన వెల్లడించారు. ఈ చర్యలు ప్రజలలో ట్రాఫిక్ నియమాల పట్ల అవగాహన పెంచడానికే నిర్వహించామని పేర్కొన్నారు.

# జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల కమిటీలను రద్దుచేయాలి

## ◆ అధికారులకు పూర్తి స్వేచ్ఛనివ్వాలి

**వరంగల్ వాయిస్, భూపాలపల్లి :** జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల కమిటీలను రద్దుచేసి అధికారులకు పూర్తి స్వేచ్ఛనివ్వాలని బహుజన సమాజ్ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు పొన్నం భిక్షపతి గౌడ్ కోరారు. గురువారం జిల్లా బహుజన సమాజ్ పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి అతిథులుగా విచ్చేసిన జిల్లా ఇంచార్జ్ వేల్పుగొండ మహేందర్, జిల్లా అధ్యక్షులు పొన్నం భిక్షపతి గౌడ్ హాజరై మాట్లాడుతూ జిల్లాలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇండ్ల గ్రామ కమిటీలలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెత్తనం చెలాయిస్తూ ప్రభుత్వ అధికారులను పక్కదారి పట్టిస్తున్నారని నిరుపేదలను ఇబ్బందులకు గురిచేస్తూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని అధికార పార్టీ నాయకులు అధికారులను ఒత్తిడికి గురిచేస్తున్నారని మండిపడ్డారు. నిరుపేదలను గుర్తించి వారికి ఇండ్లు మంజూరు చేయాలని లేని ఎడల రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఇండ్ల మంజూరు సమాచారాన్ని సేకరించి



పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రాల్లోని ఎంపీడీవోలను జిల్లా కలెక్టర్ ని బాధ్యులను చేస్తూ గూడు లేని నిరుపేదల పక్షాన నిరంతరం పోరాటం చేస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల గ్రామ కమిటీలను రద్దు చేసేంత వరకు వివిధ రూపాలలో పార్టీ కార్యాచరణ తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మేకల ఓంకార్, భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జి మురారి సదానందం, నియోజకవర్గ అధ్యక్షులు కొయ్యడ దామోదర్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కోడెపాక విజయ, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఫీజుల నియంత్రణ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలి



● అడిషనల్ కలెక్టర్ కు ఏఐఎస్ఎఫ్ వినతి

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల ఫీజుల నియంత్రణ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని, మౌలిక సదుపాయాలు లేని పాఠశాలలను సీజ్ చేయాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా కమిటీ అడిషనల్ కలెక్టర్ గణేష్ రాథోడ్‌కు వినతిపత్రం సమర్పించింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి ప్రణీత్ గౌడ్, కార్యదర్శి భాషబోయిన సంతోష్ మాట్లాడుతూ జీవో నంబర్ 42 ప్రకారం ప్రభుత్వ నియమాలకే అనుగుణంగా ఫీజులు వసూలు చేయాలని, కలెక్టర్, డీఈఓ, పేరెంట్స్ కమిటీ అనుమతితో మాత్రమే ఫీజులు పెంచే అధికారం ఉందని స్పష్టం చేశారు. కానీ ప్రతి ఏడాది ప్రైవేట్ పాఠశాలలు 10 శాతం నుంచి 20 శాతం వరకు నిర్బంధంగా ఫీజులు పెంచుతూ పేద విద్యార్థులను తీవ్రంగా దెబ్బతీస్తున్నాయని ఆరోపించారు. ఇతర డిమాండ్లలో జీవో నంబర్ 1, 10, 92, 42లను పకడ్బందీగా అమలు చేయాలని, "డీజీ", "ఒలింపియాడ్", "ఈటెక్నో" లాంటి అనుమతి లేని పేర్లతో నడుస్తున్న పాఠశాలలను గుర్తించి చర్యలు తీసుకోవాలని, అలాగే మౌలిక సదుపాయాలు లేని పాఠశాలలపై మానిటరింగ్ పెంచాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో సదుపాయాల మెరుగుదలకు చర్యలు చేపట్టాలని కూడా డిమాండ్ చేశారు. లేదంటే, అనుమతులు లేని, మౌలిక సదుపాయాలు లేని పాఠశాలల ఎదుట నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కుక్కల కుమార్, వేల్పుల చరణ్, సమితి సభ్యులు శ్రీపతి వినయ్, కావేడ్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి పొన్నం జన్మదిన వేడుకలు

## ◆ శుభాకాంక్షలు తెలిపిన జమ్మికుంట ఏఎంసీ చైర్ పర్సన్

**వరంగల్ వాయిస్, కొత్తకొండ :** రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పుట్టినరోజు సందర్భంగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం గురువారం కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి దేవాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం మాట్లాడుతూ రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రానున్న రోజుల్లో మరెన్నో ఉన్నతమైన పదవులు అధిరోహించాలని కోరారు. జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎగ్గెటి సదానందం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు పాల్గొన్నారు.

### కమలాపూర్‌లో..

**వరంగల్ వాయిస్, కమలాపూర్:** మండల కేంద్రంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ 58వ జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు గుండపు చరణ్ పటేల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదినాన్ని సంతోషంగా జరిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తవుటం ఝాన్సీ రాణి రవీందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలసాని రమేష్ గౌడ్, పోడేటి భిక్షపతి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దూడ శ్రీకాంత్, కాంగ్రెస్ నాయకులు బొల్లం రాజిరెడ్డి, చెరుపెల్లి రామచంద్రం, కెత్తె రవి, పెరుమాండ్ల పరుశురాములు, వాసాల శ్రీనివాస్, ఇల్లంతకుంట దేవస్థానం డైరెక్టర్ రెక్కల నారాయణరెడ్డి, గూడెపు మొగిలయ్య, మార్కెట్ డైరెక్టర్లు సముద్రాల కృష్ణ, ఆకినపెల్లి భిక్షపతి, నగ్గుల లింగయ్య, కిన్నెర కృష్ణమూర్తి, పుల్ల శోభన్ బాబు, పాక శ్రీనివాస్, మొగిలిచర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





### జమ్మికుంటలో..

**వరంగల్ వాయిస్, జమ్మికుంట:** రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదినాన్ని జమ్మికుంట పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం ఆధ్వర్యంలో నిర్వహించగా, కేక్ కట్ చేసి పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్వప్న సదానందం మాట్లాడుతూ, పొన్నం ప్రభాకర్ తమ రాజకీయ ప్రస్థానాన్ని ఎన్.ఎస్.యూ.ఐ విద్యార్థి సంఘం ద్వారా ప్రారంభించి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర అధ్యక్షుడిగా, మార్కెట్ కమిటీ చైర్మన్‌గా, అనంతరం కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడిగా సేవలందించారని పేర్కొన్నారు. ప్రత్యేక తెలంగాణ కోసం ఉద్యమంలో పార్లమెంట్‌లో పెప్పర్ స్ప్రే దాడికి కూడా లొంగకుండా అంకితభావంతో పోరాడి, రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన నేతగా గుర్తింపు పొందారు. ప్రస్తుతం బీసీ, రవాణా శాఖ మంత్రిగా రాష్ట్ర ప్రజలకు సేవలందిస్తున్నారన్నారని కొనియాడారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కందాల తిరుపతి, దొడ్డి శ్యాం కుమార్, ఎగ్గెటి సదానందం, జమ్మికుంట ఆర్తిదారుల సంఘం, దాడువాయిల సంఘం అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు, ఆర్తి ట్రేడర్స్, హమాలీలు, సిబ్బంది పాల్గొన్నారు.



# పిల్లలను కనడం... ఓ పెద్ద టాస్క్: దీపిక




బాలీవుడ్‌లో తమదైన నటతో స్టార్స్‌గా ఎదిగారు దీపికా పదుకుణె–రణ్‌వీర్ సింగ్. సినిమా పరిశ్రమలో ఈ జంట తమకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ఇప్పటికీ బాలీవుడ్ లో భారీ రెమ్యూనరేషన్ తీసుకునే టాప్ స్టార్లలో వీరిద్దరూ ఉంటారు. ఇక మూడుముళ్ల బంధంతో ఒక్క–టైన ఈ జంట తమ ఆరేళ్ల వైవాహిక బంధానికి ప్రతీకగా, ఈ ఏడాది సెప్టెంబర్ లో పండంటి ఆడబిడ్డని తమ జీవితంలోకి ఆహ్వానించారు. దీంతో ఈ బాలీవుడ్ లవ్లీ కపుల్ ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. మాతృత్వాన్ని ఆస్వాదిస్తున్నా అంటూనే దీపికా తిరిగి తన కెరీర్ ను మొదలు పెట్టింది. ఒప్పుకున్న సినిమాలు కంప్లీట్ చేసే పనిలో పడిరది. అయితే తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఈ దీపిక రణ్ వీర్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకుంది. దీపిక మాట్లాడుతూ.. 'పెళ్లయిన కొత్తలో ఓ సారి పిల్లలను కనడం గురించి రణ్‌వీర్ తో మాట్లాడుతూ.. ఎప్పుడు ప్లాన్ చేద్దాం అని అడిగాను. దానికి ఆయన సమాధానం ఇస్తూ.. పిల్లలను కనడం ఇద్దరి నిర్ణయం అయినప్పటికీ.. మోయాల్సింది నువ్వు మాత్రమే. బేబీ నీ శరీరంలోనే పెరుగుతుంది. కాబట్టి నువ్వే నిర్ణయం తీసుకోవాలి. పిల్లలను కనగలను అని నీకు ఎప్పుడు అనిపిస్తే అప్పుడు ప్లాన్ చేద్దాం అన్నారు. ఆయన మాటలు నాకు ఎంతో ధైర్యాన్ని ఇచ్చాయి' అని దీపికా చెప్పుకొచ్చింది.

# హరిహరవీరమల్లు షూటింగ్ పూర్తి





## జూన్ 12న విడుదలకు డేట్ ఫిక్స్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్‌కి బిగ్ అప్‌డేట్ వచ్చింది. హరిహర వీరమల్లు సినిమా షూటింగ్ ఫైనల్‌గా కంప్లీట్ అయిపోయింది. ఎన్నో అవాంతరాల తర్వాత ఈ మూవీ రిలీజ్ డేట్ గురించి క్లారిటీ– వచ్చేసింది. మొదట మే 9 అని అధికారికంగా అనౌన్స్ చేసినా, షూటింగ్ జస్ట్ రెండు మూడు రోజుల క్రితమే ముగిసింది కాబట్టి, అంత తొందరగా రిలీజ్ చేయడం కాస్త కష్టమే. ఇప్పుడు తాజా బజ్ ఏంటంటే, ఈ సినిమా జూన్ 12న థియేటర్స్‌లో సందడి చేయబోతోంది! ఈ విషయాన్ని కన్ఫర్మ్ చేస్తూ లీడిరగ్ టికెట్ సెల్లింగ్ ఎ□`లాట్‌ఫాం బుక్ మై షో జూన్ 12 డేట్‌తో 'కమింగ్ సూన్' అంటూ ఫైర్ అనౌన్స్‌మెంట్ ఇచ్చేసింది. సోషల్ మీడియాలో ఫ్యాన్స్ ఇప్పటికే హైప్ మోడ్‌లోకి వెళ్లిపోయారు. ఈ సినిమా షూటింగ్ స్టార్ట్ అయ్యి దాదాపు నాలుగేళ్లు అవుతోంది. 2020లో అనౌన్స్ అయిన హరిహర వీరమల్లు షూటింగ్‌లో కోవిడ్ పాండమిక్, పవన్ కళ్యాణ్ రాజకీయ కమిట్‌మెంట్స్ వల్ల బోలెడు డిలేస్ ఫేస్ చేసింది. ఆయన ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ– సీఎంగా బిజీగా ఉండటంతో షూటింగ్ కాస్త స్లో అయింది. అయినా, 2024 సెప్టెంబర్‌లో విజయవాడలో సెట్‌లో షూటింగ్ రీస్టార్ట్ అయ్యి, మే 6, 2025 నాటికి ఫైనల్‌గా వ్రాప్ అయిపోయింది. ఇప్పుడు పోస్ట్–ప్రొడక్షన్, పవ్, డబ్బింగ్ వర్క్ ఫుల్ స్పీడ్‌లో జరుగుతోంది. పవన్ కళ్యాణ్ –టైటిల్ రోల్‌లో వీరమల్లుగా కనిపించబోతున్నాడు. బాబీ డియోల్ మొగల్ బాద్‌షా ఔరంగజేబ్‌గా విలన్ రోల్‌లో కనిపిస్తారు. నిధి అగర్వాల్ లీడ్ హీరోయిన్‌గా, అనుపమ్ ఖేర్, నర్గీస్ ఫక్రీ, నోరా ఫతేహి లాంటి స్టార్ కాస్ట్ ఈ మూవీలో ఉన్నారు. డైరెక్షన్ క్రిష్ జాగర్లమూడి, జ్యోతి కృష్ణ కాంబోలో జరిగింది. సినిమాకి ఆస్కార్ విన్నర్ ఎంఎం కీరవాణి మ్యూజిక్ ఇచ్చారు, ఇప్పటికే 'మాట వినాలి', 'కొల్లగొట్టినాదిరో' సాంగ్స్ రిలీజ్ అయి ట్రెడ్ అయ్యాయి.



# ఇట్స్ న్యూ బిగినింగ్.. సమంత ఆసక్తికర పోస్ట్



ఏమాయ చేసావేతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన సమంత ఆ సినిమా సూపర్ హిట్ తో బ్యాక్ టు– బ్యాక్ సినిమాలతో స్టార్ హీరోయిన్ గా మారింది. ఆ దశలోనే అక్కినేని వారి వారసుడు నాగచైతన్య తో ప్రేమాయణం, పెళ్లి.. విడాకులు ఇలా అన్ని చకచకా జరిగిపోయాయి. చైతు నుండి విడాకులు తీసుకున్నాక టాలీవుడ్‌కు దూరంగా ఉంటూ వస్తోంది సమంత. అదే టైమ్ లో బాలీవుడ్ లో ఫ్యామిలీ మెన్ సిరీస్ తో సూపర్ హిట్ అందుకుంది. ఈ సిరిస్ తో ప్రశంసలతో పాటు– ఆ సిరిస్ దర్శకులలో ఒకరైన రాజ్ నిడమోరుతో ప్రేమలో పడిరదనే ఆరోపణలు ఎదుర్కొంది సమంతా. రాజ్.. సమంతలు రిలేషన్ లో ఉన్నారనే టాక్ నడిచింది. ఓ వైపు సామ్ మొదటి భర్త నాగ చైతన్య మరో పెళ్లి చేసుకోవడంతో సమంత కూడా పెళ్లి పీటలు ఎక్కబోతుందని వార్తలు హల్ చల్ చేసాయి. కానీ అవన్నీ గాసిప్ లాగే మిగిలాయి. కానీ ఇప్పుడు లేటె–స్ట గా సమంత ' ఇది చాలా కష్టమైన ప్రయాణం. కానీ ఇక్కడి వరకూ చేరుకున్నాం. ఇట్స్ న్యూ బిగినింగ్ ' అని పోస్ట్ చేస్తూ దర్శకుడు రాజ్ నిడిమోరుతో దిగిన ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఇక సమంత నిర్మించిన శుభం మే 9న విడుదల కానుంది. 'సినిమా బండి' ఫేమ్ ప్రవీణ్ కండ్రేగుల దర్శకత్వం వహించాడు. ఈయన డైరెక్ట్ చేసిన తొలిసినిమా 'సినిమా బండి' కి రాజ్ నిడిమోరు నిర్మాతగా వ్యహరించగా రెండవ సినిమాను సమంత నిర్మించడం కొసమెరుపు. ఇంతకీ సమంత చెప్పిన ఆ న్యూ బిగినింగ్ లోగుట్టు ఏమిటో వేచి చూడాల్సిందే.

# నేనే కృష్ణుడిని

## మనసులో మాట వెల్లడించిన అమీర్ ఖాన్



మహాభారంతం కల నెరవేర్చే క్రమంలో బాలీవుడ్ నటుడు అమిర్ ఖాన్ ఒక్కో విషయం వెల్లడిస్తున్నాడు. అతిపెద్ద పాన్ ఇండియా ప్రాజెక్ట్ అయిన మహాభారతంపై ఎప్పటికప్పుడు వార్తలు వస్తూనే ఉన్నాయి. ఈ భారీ ప్రాజెక్ట్ తన డ్రీమ్ అని అమిర్ ఖాన్ ఇప్పటికే చాలా సార్లు ప్రకటించారు. ఇక తాజాగా ఈ ప్రాజెక్ట్ గురించి మరోసారి స్పందించారు అమిర్ ఖాన్. 'ఈ సినిమాను ఈ ఏడాదిలోనే ప్రారంభించేందుకు ప్రయత్నాలు చేస్తున్నాం. ఇందులో నాకు కృష్ణుడి పాత్ర చేయాలని ఉంది. ఆ పాత్ర నన్ను ఎంతగానో ఆకట్టుకుంది. ఒక పాత్రలో ఇన్ని రకాల వేరియేషన్స్ ఉంటాయా అనిపించేలా ఉంటుంది కృష్ణుడి పాత్ర. ఆ పాత్రలో నటించడం చాలా కష్టం. అందులో ఉండే అన్ని షేడ్స్ విభిన్నంగా ఉంటాయి. అందుకే ఆ పాత్ర చేయాలని ఉందని తెలిపారు. ఈ మహాభారతంను ఒక మూవీలో చూపించలేం. దాన్ని కొన్ని భాగాలుగా చూపించొచ్చు. ఆ మూవీ స్క్రిప్ట్ కోసమే కొన్నేళ్ల టైమ్ పడుతుంది. త్వరలోనే అది నెరవేరుతుందని ఆశిస్తున్నాను. ప్రస్తుతం సినిమాల పరంగా కొంత స్పీడ్ తగ్గింది. కానీ నా సినిమాల కోసం ఎన్ని జాగ్రత్తలు తీసుకోవాలో అన్ని తీసుకుంటున్నాను. నా సినిమాల్లో నేను లాభాల్లో షేర్ తీసుకుంటాను. హిట్ అయితే మాత్రమే ఈ షేర్ తీసుకుంటా. ఒకవేళ ఫ్లాప్ అయితే ఒక్క రూపాయి కూడా తీసుకోను. ఎందుకంటే సినిమా నష్టాల్లో కూడా నేను బాధ్యత తీసుకోవాలి అనుకుంటాను' అంటూ చెప్పుకొచ్చాడు అమిర్ ఖాన్. మొత్తంగా మహాభారతం ఎలా తీస్తారన్న ఆసక్తి నెలకొంది.



# స్ఫూర్తిదాయకం

- **హసన్‌పర్తిలో ఎన్ సీసీ శిబిరం**
- **అగ్నివీర్ ఆశావహులకు వేదిక**

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** విద్యార్థి దశలోనే సాయుధ దళాలపై శ్రద్ధాసక్తులను పెంపొందించే దిశగా పది రోజుల ప్రత్యేక ఎన్ సీసీ శిబిరం కొనసాగుతోంది. హసన్‌పర్తిలోని గ్రీన్‌వుడ్ హైస్కూల్‌లో మే 1న ప్రారంభమైన ఈ శిబిరం 10వ తేదీన ముగియనుంది. ఇది వరంగల్‌లోని ఎన్ సీసీ క్యాడెట్‌లకు స్ఫూర్తిదాయకంగా నిలిచింది. ఈ శిబిరంలో క్యాడెట్‌లను సాయుధ దళాల వైపు ప్రేరేపించే కార్యకలాపాలు జరిగాయి. మ్యాప్ రీడింగ్, ప్రిస్మాటిక్ దిక్సూచిపై ప్రాథమిక అంశాలు, అడ్డంకి శిక్షణ, టెంట్ పిచింగ్, ఎలక్ట్రికల్ సాఫ్ట్ స్కిల్స్, డిబేట్, గ్రూప్ చర్చ వంటి విస్తృత శ్రేణి అంశాల్లో వారికి శిక్షణ ఇచ్చారు. ఈ శిబిరం అగ్నివీర్ ఆశావహులకు మాక్ టెస్ట్ ద్వారా ఎంపిక ప్రక్రియపై అభ్యాసం ఇవ్వడం ద్వారా వారికి ఒక వేదికగా మారనుంది. డ్రిల్ ఇతర ఎంపిక విధానాల ద్వారా క్యాడెట్‌లను సైనిక శిబిరానికి షార్ట్‌లిస్ట్ చేశారు. ఎనిమిదో రోజు గురువారం దేశభక్తి, జాతీయవాదం ఆధారంగా క్యాడెట్లు సాంస్కృతిక ప్రదర్శనను నిర్వహించారు. శిబిరం ముగింపునకు వరంగల్ గ్రూప్ కమాండర్ కల్నల్ సచిన్ నింబాల్కర్, వీర్ చక్ర, వీఎస్ఎం విచ్చేసి క్యాడెట్లను ప్రోత్సహించారు. క్యాంప్ కమాండెంట్ కల్నల్ సెంథిల్ రామధురై, డిప్యూటీ క్యాంప్ కమాండెంట్ లెఫ్టినెంట్ కల్నల్ రవి కుమార్ సుంగారే అన్ని రంగాలలో క్యాడెట్ల ప్రమేయాన్ని అభినందించారు. వారు నేర్చుకున్న వాటిని వారి జీవనశైలిలో కూడా అచరించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ శిబిరాన్ని మూడవ శిబిర కమాండెంట్, డిప్యూటీ శిబిర కమాండెంట్, సుబేదార్ మేజర్ జయరామ్ సింగ్, శిక్షణ జేసీఓలు ప్రేమ్ చౌరాసియా, బెటాలియన్ హవిల్దార్ మేజర్ సందీప్ ఇతరులు నిర్వహించారు. ఈ శిబిరాన్ని 10(టి)బెటాలియన్ ఎన్ సీసీ వరంగల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అసోసియేటెడ్ ఎన్ సీసీ అధికారులైన లెఫ్టినంట్ విష్ణువర్ధన్ రెడ్డి, ఫస్ట్ ఆఫీసర్ ఎస్.రాధా కృష్ణన్, థర్డ్ ఆఫీసర్ లు ఎండి. రియాజుద్దీన్, ధనంజయ్, టి.సజని, కె.భవాని, కేర్‌టేకర్లు డి.ప్రదీప్, వెంకటరత్నం, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# అప్రమత్తంగా ఉండాలి

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** త్రైమాసిక తనిఖీల్లో భాగంగా గురువారం హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఈవీఎం గిడ్డంగులను తణిఖీ చేసారు. రాష్ట్ర ఎన్నికల సంఘానికి పంపించే పిరియాడికల్ తణిఖీ నివేదిక సందర్భంగా ఎనుమాముల మార్కెట్ ప్రాంగణంలోని ఈవీఎం గిడ్డంగుల వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీసు గార్డ్ హాజరు, సమయపాలన రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించారు. ఈవీఎం గిడ్డంగుల వద్ద విధులు నిర్వర్తించే పోలీసులు, గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. అనుక్షణం సీసీ టీవీ కెమెరాల ద్వారా పరిశీలిస్తుండాలని పోలీసు సిబ్బందిని కలెక్టర్ సూచించారు. ఏమరు పాటుతో వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా కలెక్టరేట్ ఎలక్షన్ సూపరింటెండెంట్ ప్రసాద్ పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవనం నిషేదం

- **అతిక్రమిస్తే చర్యలు తప్పవు**
- **వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్**




**వరంగల్ వాయిస్, క్రైం :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రజలను ఇబ్బందులకు గురిచేసేలా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తప్పవని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాలతో పాటు మద్యం దుకాణాల ముందు మద్యం సేవిస్తూ అ ప్రాంతం నుంచి వచ్చిపోయే ప్రజలతో పాటు చిన్న పిల్లలు ఇబ్బందులకు గురవుతున్నట్లు పోలీసులకు పలు ఫిర్యాదులు రావడంలో దీనిపై సీపీ సీరియస్ అయ్యారు. ఇందుకోసం వరంగల్ పోలీస్ కమిషనర్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పగలు, రాత్రి సమయాల్లో మద్యం దుకాణం పరిసరాలతో పాటు నిర్మానుష్య ప్రదేశాల్లో ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహించడంతో పాటు నిర్మాణంలో వున్న భవనాలు, మనుషులు నివాసం లేని పురాతన భవనాల్లో తనీఖీలు నిర్వహించాల్సిందిగా వరంగల్ పోలీస్ కమిషనర్ అదేశాలు జారీ చేశారు. దీంతో బుధవారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న నిన్న ఒక్కరోజే మొత్తం 221 మంది మందుబాబులపై సిటీ పోలీస్ యాక్ట్ క్రింద కేసులు నమోదు చేయడం జరిగింది. అలాగే మద్యం దుకాణాల పరిసరాల్లో ఎవరు కూడా బహిరంగంగా మద్యం సేవించకుండా మద్యం దుకాణా యజమానులు తగురీతిలో చర్యలు తీసుకోవాలని లేకుంటే మద్యం దుకాణాలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఇకపై ఎవరైన బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు.



# లక్ష్య సాధనలో జిల్లాని ముందుంచాలి

- **జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**వరంగల్ వాయిస్, జనగామ :** నిరుపేదలకు వైద్యం అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గురువారం కలెక్టరెట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు పని తీరుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రసూతి సేవలతో పాటు డెలివరీలు నెలకు 50కి తగ్గకుండా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో 15కి తగ్గకుండా డెలివరీలు చేయాలని సూచించారు. అలాగే గర్భిణి స్త్రీకి సంబంధించి రిజిస్ట్రేషన్ నుంచి మొదలు కొని ప్రసూతి అయ్యే వరకు సేవాలోపం ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, తర్వాత గర్భిణీ ప్రసూతి సేవల్లో ఎలాంటి సేవాలోపం జరుగకుండా అవసరమైతే పై ఆసుపత్రులకు సమయాభావం లేకుండా తొందరగా పంపించాలన్నారు. జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి టీ.హబ్ కు పంపే రక్త నమూనాలను కనీసం 25కి తగ్గకుండా టి.హబ్ కు పంపాలన్నారు. ఈ ఎండా కాలంలో వడ దెబ్బకి సంబంధించిన అవగాహన కార్యక్రమాలు, తగిన ఆరోగ్య సలహాలు, తగినన్ని ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. చిఈ సమీక్షా సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.కె.మల్లిఖార్జున్ రావు, జిల్లా తెలంగాణ వైద్య విధాన పరిషత్ కో ఆర్డినేటర్ డా.వీరంజనేయులు, జిల్లా ప్రోగ్రాం అధికారులు డా.డి.రవీందర్ గౌడ్, డా.స్వర్ణ కూమారి, డా.సుధీర్, డా.అశోక్ కుమార్, డా.కమల్ హసన్, సామాజిక ఆరోగ్య కేంద్రాల సూపరింటెండెంట్లు, స్పెషలిస్ట్ వైద్యులు, అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలి




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలని, మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని పౌరహక్కుల సంఘం నేతలు డిమాండ్ చేశారు. హనుమకొండలోని ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మే 11న ఉదయం 10 గంటలకు ప్రెస్ క్లబ్ లో నిర్వహించనున్న ఉమ్మడి వరంగల్ జిల్లా 3వ మహా సభను విజయవంతం చేయాలంటూ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆదివాసీలు అనేక అటవీ హక్కులు కలిగి ఉంటారని గుర్తు చేవారు. అయితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దేశ, విదేశీ కార్పొరేట్లకు అక్కడ ఉండే లక్షల కోట్ల విలువైన ఖనిజ సంపదలను గుర్తించి ఎంఓయూ ఒప్పందాలు కుదుర్చుకొని ఆదివాసులు, వారి హక్కులను ఉల్లంఘిస్తున్నారని ఆరోపించారు. కార్పొరేట్ల ప్రయోజనాల కోసం అక్కడి ఆదివాసీలను, వీరికి అండగా ఉంటున్న మావోయిస్టులను అంతం చేయాలన్న లక్ష్యంతో ఆపరేషన్ కగార్ పేరుతో వేలాది సాయుధ బలగాలను దండకారణ్యం మొత్తం చుట్టుముట్టి ఇప్పటికే నాలుగు వందల మందికి పైగా అమాయక ఆదివాసీలను, మావోయిస్టులను ఎన్ కౌంటర్ రూపంలో హతమర్చారన్నారు. దీనిని వ్యతిరేకించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. గతంలో సుప్రీంకోర్టు కూడా దేవ ప్రజలను దేశ సైన్యం చంపడం మంచి పరిణామం కాదని తెలిపిందన్నారు. నేడు దండాకారణ్యంలో కొనసాగుతున్న పారిశ్రామిక విధానం మనిషికి, ప్రకృతికి ఉండవలసిన సమతుల్యతను దెబ్బదీస్తోందన్నారు. మనిషి బ్రతకడానికి, ఎదగడానికి, కనీస జీవన ప్రమాణాలు సమాజ అభివృద్ధికి పొందే హక్కుల కోసం భావ ప్రకటన, జీవించే హక్కుల కోసం ప్రభుత్వ, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని, ప్రజా ఉద్యమాలకు మద్దతుగా పౌర హక్కుల సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా మూడో మహా సభలను ప్రజలు, ప్రజాస్వామిక వాదులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పౌరహక్కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.నారాయణ రావు, జిల్లా అధ్యక్షుడు పి.రమేష్ చందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సారంగపాణి, భారత్ బచావో జిల్లా అధ్యక్షుడు వెంగల్ రెడ్డి, అమరుల బందు, మిత్రుల సంఘం ప్రతినిధి శాంత్, తెలంగాణ ప్రజా ఫ్రంట్ నేత జె.కుమారస్వామి, విరసం జిల్లా అధ్యక్షుడు కొడెం కుమారస్వామి, ఎస్.ఓంబ్రహ్మం, అవినాష్, ప్రవీణ్, బి.జయంత్, అమరేందర్, మాంచాల తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com